# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్ 04.09.2025 | 24 క్యారెట్లు 10,698.00 | కిలో వెండి 1,37,100 | 29 °C | సంపుటి:3 | సంచిక:247

www.vishalabharati.com


## కాళేశ్వరం వల్ల తెలంగాణ రైతు బతుకు మారింది



3 లో



# మీ గొడవల్లోకి నన్ను లాగొద్దు

- హరీశ్ రావు, సంతోష్ రావుల వెనుక సీఎం
- దుమారంరేపుతున్న కవిత వ్యాఖ్యలు
- సీఎం రేవంత్ రెడ్డికి సరెండరై కుట్రలు
- ఆరోపణలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్
- బీఆర్ఎస్ కాలగర్భంలో కలిసిపోతుంది
- విపరీతమైన అవినీతి సొమ్ము వచ్చింది
- పంపకాల్లో ఒకరినొకరు సహించుకోలేదు
- వాళ్లు చేసిన పాపం ఊరికే పోదన్నారు

విశాలభారతి, స్టేట్ బ్యూరో: బీఆర్ఎస్ పార్టీని హస్తగతం చేసుకునేందుకు కుట్ర జరుగుతుందని...హరీశ్ రావు, సంతోష్ రావుల వెనుక సీఎం రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తున్నారు అని కవిత ఆరోపించిన సంగతి తెలిసిందే. హరీశ్ రావు, సంతోష్ రావు, నవీన్ రావులు సీఎం రేవంత్ రెడ్డికి సరెండరై ఈ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ ఆరోపణలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ కాలగర్భంలో కలిసిపోతున్న పార్టీ అని, విపరీతమైన అవినీతి సొమ్ము వచ్చాక పంపకాల్లో ఒకరినొకరు సహించుకోలేని పరిస్థితి ఆ పార్టీలో దాపురించిందని సీఎం రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.

2 లో



# గాడిదను చూస్తేనే గుర్రం విలువ తెలుస్తది

### రేవంత్ రెడ్డిపై కేటీఆర్ విమర్శలు

- కేసీఆర్ నాయకత్వంలో స్వర్ణయుగం
- సీబీఐ విచారణ జరపడం సిగ్గుచేటు
- మోదీ సంస్థ అని రాహుల్ అన్నారు
- కాంగ్రెస్ పాలనలోనే ఆగమాగమైంది
- కేసీఆర్ ఉన్నప్పుడే బాగుంది
- బీఆర్ఎస్‌కు కాంగ్రెస్ వత్తాసు

విశాలభారతి, స్టేట్ బ్యూరో: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మణుగూరులో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణకు నిజమైన స్వర్ణయుగం వచ్చిందని పేర్కొన్నారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ వంటి ప్రాజెక్టులు రాబోయే 50 ఏళ్లపాటు హైదరాబాద్ తాగునీటి అవసరాలను తీర్చగలవని చెప్పారు.

2 లో

విశాలభారతి, స్టేట్ బ్యూరో: బీఆర్ఎస్ పార్టీ నుంచి కవిత సస్పెన్షన్...ఆమె పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన ఎపిసోడ్ అంతా ఒక డ్రామాగా మంత్రి సీతక్క అభివర్ణించారు. కవిత ఎపిసోడ్ అంతా పెద్ద రాజకీయ కుటుంబ డ్రామా అని చెప్పుకొచ్చారు.

మిగతా 2 లో



# కవిత ఎపిసోడ్ అంతా డ్రామా..!

- బీఆర్ఎస్ పార్టీ నుంచి కవిత సస్పెన్షన్
- పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా
- అంతా ఒక డ్రామా.. మంత్రి సీతక్క
- కేసీఆర్ సమస్యను పరిష్కరించలేరా
- కాళేశ్వరంలో కుటుంబం అవినీతి
- అందుకే కావాలని గొడవకు దిగారు
- ఓడగొట్టేందుకు వందల కోట్లు ఖర్చు


తెలంగాణ జాతిపితగా చెప్పుకునే కేసీఆర్ కుటుంబ సమస్యను పరిష్కరించుకోలేని బలహీన పరిస్థితుల్లో ఉన్నాడా? అని ప్రశ్నించారు. నలుగురు కుటుంబ సభ్యులను కూర్చోబెట్టి మాట్లాడి సర్దుబాటు చేయలేని స్థితికి చేరుకున్నాడా? అని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్ కుటుంబం అవినీతి బయట పడేసరికి కేసీఆర్ కుటుంబ

... మిగతా 2 లో

# కేసీఆర్ ఫ్యామిలీ కొత్త డ్రామాలు

### కవితపై బండి సంజయ్ విమర్శలు

- కవిత రాజీనామాచేస్తే ఏమవుతుంది
- కాళేశ్వరం ఇష్యూను డైవర్ట్ చేసే యత్నం
- రాజీనామాతో ప్రజలకు ఏమి ఒరిగేది లేదు
- ఎన్నికలు జరిగితే బీజేపీకే అధికారం
- లోకల్‌బాడీ ఎన్నికల్లో గెలుపు ఖాయం
- బీఆర్ఎస్‌కు కాంగ్రెస్ వత్తాసు



విశాలభారతి, స్టేట్ బ్యూరో: బీఆర్ఎస్ పార్టీ నుంచి కవిత సస్పెన్షన్.. ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా అంశాలపై బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక కామెంట్స్ చేశారు. కవిత రాజీనామాచేస్తే ఏమవుతుందని ప్రశ్నించారు. కాళేశ్వరం ఇష్యూను డైవర్ట్ చేయడానికి వాళ్లంతా కలిసి ఈ డ్రామా

మిగతా 2 లో



ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు

బుధవారం మీడియాతో మాట్లాడారు

# మేకవన్నె పులులతో జాగ్రత్త నాన్న: కవిత

2 లో

- పార్టీ సభ్యత్వాని,ఎమ్మెల్సీకి రాజీనామా
- హరీష్ రావు, సంతోష్ రావు టార్గెట్
- పార్టీని హస్తగతం చేసే ప్రయత్నాలు
- సంతోష్ రావు కూరలో ఉప్పు లెక్క
- రాష్ట్రంలో కాంగ్రెస్‌తో కుమ్మకయ్యారు
- రాఖీకి ముందు రోజు కేటీఆర్‌కు మెసేజ్

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

గురువారం
04.09.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com



## వినాయక పూజల్లో మాజీ కార్పొరేటర్



**సికింద్రాబాద్, విశాలభారతి:**
వినాయక చవితి నవరాత్రి పూజలలో భాగంగా బుధవారం వారాసిగూడ, పార్సిగుట్ట, బౌద్ధ నగర్, నామాల గుండు తదితర ప్రాంతాలలో పూజలు నిర్వహించారు. పలు అన్నదానా లలో పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్. బౌద్ధనగర్ మాజీ కార్పొరేటర్ పి స్వరూప గౌడ్, భాస్కర్ గిరి,అరవింద్, సందీప్, ఉన్ని కృష్ణ, రాజు, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# మీ గొడవల్లోకి నన్ను లాగొద్దు

- హరీశ్ రావు, సంతోష్ రావుల వెనుక సీఎం
- దుమారంరేపుతున్న కవిత వ్యాఖ్యలు
- సీఎం రేవంత్ రెడ్డికి సరెండరై కుట్రలు
- ఆరోపణలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్
- బీఆర్ఎస్ కాలగర్భంలో కలిసిపోతుంది
- విపరీతమైన అవినీతి సొమ్ము వచ్చింది
- పంపకాల్లో ఒకరినొకరు సహించుకోలేదు
- వాళ్లు చేసిన పాపం ఊరికే పోదన్నారు



మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేట మండల పరిధిలోని వేములలో బుధవారం ఎస్‌జీడీ ఫార్మా రెండో యూనిట్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి అనంతరం ప్రసంగించారు. మాజీమంత్రి హరీశ్‌రావు, సంతోష్‌రావు వెనుక రేవంత్‌రెడ్డి ఉన్నారంటూ కవిత చేసి వ్యాఖ్యలపై ఘాటుగా సమాధానం ఇచ్చారు. ప్రజలు తిరస్కరించిన వాళ్ల వెనుక తానెందుకు ఉంటాను? తనకు అంత సమయం లేదు అని చెప్పుకొచ్చారు. మీ గొడవల్లోకి మమ్మల్ని లాగొద్దని అన్నారు. వాళ్లు చేసిన పాపం ఊరికే పోదని....అనుభవించక తప్పదు అని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

గతంలో ఎవరినీ రాజకీయంగా బతకనివ్వమని....ఎందరినో అక్రమంగా జైళ్లకు పంపినవారు ఇప్పుడు వాళ్లే కడుపులో కత్తులు పెట్టుకుని తన్నుకు చస్తున్నారని....యాసిడ్ దాడులు చేసుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు.

ఎవరో చెత్తగాళ్ల వెనుక తానేందుకు ఉంటానని ప్రశ్నించారు. తాను ఎవరి వెనుక ఉండనని...ఉంటే ముందే ఉంటానని చెప్పుకొచ్చారు. ప్రజలు తిరస్కరించిన వాళ్ల వెనుక తానెందుకు ఉంటానని సీఎం రేంత్ రెడ్డి నిలదీశారు. బీఆర్ఎస్ పార్టీని వారు హస్తగతం చేసుకునేందుకు చూస్తున్నారని హరీష్ రావు, సంతోష్ కుమార్ టార్గెట్‌గా తీవ్ర ఆరోపణలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, హరీష్ రావులు కలిసి ఒకే ఫ్లైట్‌లో ప్రయాణం చేసిన సమయంలో... రేవంత్ రెడ్డి కాళ్లు పట్టుకుని హరీష్ రావు సరెండర్ అయిన తర్వాత తనపై కుట్రలు ప్రారంభమయ్యాయని ఆరోపించారు. అప్పటినుంచే తమ కుటుంబాన్ని విడిగొట్టాలనే ప్రయత్నాలు మొదలయ్యాయని అన్నారు. రేవంత్ రెడ్డి, హరీష్ రావులు ఒకే ఫ్లైట్‌లో ప్రయాణించారా? లేదా? అనేది వారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

పాల వ్యాపారం అవినీతి జరిగిందని ముఖ్యమంత్రి పీఆర్‌వో ట్వీట్ చేస్తారని... తర్వాత పేపర్‌లలో వార్తలు వస్తాయని... కానీ మూడు రోజులకు ఆ విషయం మాయం అయిపోతుందని... అదే కేటీఆర్‌ను అయితే విచారణ పేరుతో పిలిచి వేధింపులకు గురిచేస్తారు.

రేవంత్ రెడ్డితో నిఖార్సుగా కొట్లాడుతున్నాం కాబట్టే మా మీద కేసులు పెడతారు... వాళ్లది (హరీష్ రావు) మాత్రం మూడు రోజులకే గయబ్ అయిపోతుంది" అని కవిత సంచలన ఆరోపణలు చేశారు. ఇలాంటివి ఎన్నో ఆరోపణలు వచ్చాయి... కానీ అవన్నీ మాయమైపోయాయని... హరీష్ రావు మీద ఎలాంటి కేసులు, విచారణలు లేవని విమర్శించారు. కేటీఆర్‌తో బాగున్నట్టుగా హరీష్ రావు, సంతోష్ రావులు నటించవచ్చుని... వాళ్లు తమ కుటుంబ మంచి కోరుకునే వాళ్లు కాదని, తెలంగాణ మంచి కోరుకునే వాళ్లు కాదని, కేసీఆర్ మంచి కోరుకునే వాళ్లు కాదని ఆరోపించారు. వాళ్లను దూరం పెట్టి... బీఆర్ఎస్‌లో హార్డ్ కోర్ నాయకులను దగ్గరకు తీసుకుని ప్రజల్లోకి వెళితేనే బీఆర్ఎస్ బతుకుతుందని, తమ నాన్న పేరు బాగుంటుందని అన్నారు. హరీష్ రావు, సంతోష్ రావుల వల్లే కాళేశ్వరం విషయంలో కేసీఆర్ మరక అంటుకుందని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు.

## కేసీఆర్ ఫ్యామిలీ కొత్త డ్రామాలు



**(మొదటి పేజీ తరువాయి)**
ఆడుతున్నారని బండి సంజయ్ విమర్శించారు. కవిత రాజీనామాతో తెలంగాణ ప్రజలకు ఏమి ఒరిగేది లేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసి ఆడుతున్న డ్రామా ఇది. ప్రజలు వాళ్ల డ్రామాలను పూర్తిగా అర్థం చేసుకుంటున్నారు. తెలంగాణలో ఎన్నికలు జరిగితే అధికారంలోకి వచ్చేది బీజేపీనే. బీఆర్ఎస్ పార్టీ అవినీతిలో కూరుకుపోయింది. ఆ పార్టీకి కాంగ్రెస్ వత్తాసు పలుకుతుందని బండి సంజయ్ అన్నారు.

లోకల్‌బాడీ ఎన్నికల్లో పార్టీ క్యాడర్‌ను గెలిపించే బాధ్యత నాది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి కోసం నేనే నిధులు ఇస్తా. ఎంపీటీసీ గెలిపిస్తే రూ.5 లక్షలు, జడ్పీటీసీగా గెలిపిస్తే రూ. 10లక్షలు ఇస్తానని బండి సంజయ్ అన్నారు. కేంద్రం నిధులకోసం రాష్ట్ర ప్రభుత్వం లోకల్ బాడీ ఎన్నికలు పెడుతుంది. కాంగ్రెస్ పార్టీకి ప్రజాస్వామ్యంపై నమ్మకం లేదు. కేంద్రం ఇచ్చిన నిధులను దారి మళ్లిస్తున్నారని ఆయన ఆరోపించారు.

అసెంబ్లీలో వరదలు, రైతు సమస్యలు, పింఛన్, ఉద్యోగాలు, ఫీజు రీఎంబర్స్‌మెంట్‌పై చర్చ లేదు. కాళేశ్వరంపై చర్చపెట్టి ఒకరినొకరు తిట్టుకున్నారు. కేసీఆర్ సొంత బిడ్డే చెప్తుంది. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ఆమె చెప్తుంది. కాళేశ్వరంపై విచారణను సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేసింది నేనే.

అయితే, రెండేళ్లుగా సీబీఐ విచారణకు ఎందుకు ఇవ్వలేదో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. దేశంలో అతిపెద్ద కుంభకోణం కాళేశ్వరం కుంభకోణం. కోర్టులో వాదనలు వినిపించడంలో ప్రభుత్వం ఫెయిల్ అయిందని సంజయ్ అన్నారు.

అవినీతికి పాల్పడిన ఏ ఒక్కరిని వదిలిపెట్టం. ఫోన్ ట్యాపింగ్ కేసు ఎందుకు సీబీఐకి అప్పగించలేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని బండి సంజయ్ ప్రశ్నించారు. డైలీ సీరియల్ లెక్క విచారణ చేస్తున్నారు. ఫార్ములా కేసు ఎందుకు సీబీఐ విచారణ కోరడం లేదు..? విద్యుత్ కొనుగోళ్ల విషయంలో ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బండి సంజయ్ ప్రశ్నించారు.

## కవిత ఎపిసోడ్ అంతా డ్రామా..!

**(మొదటి పేజీ తరువాయి)**
సభ్యులు గొడవ పడుతున్నారు అని మంత్రి సీతక్క అన్నారు. 'అవినీతి సొమ్ము, అక్రమ సంపాదన పంపకాల్లో వచ్చిన తేడాలతోనే కేసీఆర్ కుటుంబ సభ్యులు గొడవలు పడుతున్నారు అని తెలంగాణ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు.

**నన్ను ఓడించేందుకు వందల కోట్లు ఖర్చు చేసిన పోచంపల్లి....**

మరోవైపు రాజ్యసభ సభ్యులు సంతోష్ రావు బినామీగా చెప్పుకునే పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి వందల కోట్లు సంపాదించారని కవిత ఆరోపించింది వాస్తవమేనని మంత్రి సీతక్క అన్నారు. పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ములుగులో తనను ఓడగొట్టేందుకు వందల కోట్లు ఖర్చు చేశాడు అని మంత్రి ఆరోపించారు. కవిత ఆరోపించిన బినామీ ఆస్తులపై టిఆర్ఎస్ ఎందుకు స్పందించడం లేదు అని నిలదీశారు. కేటీఆర్ ప్రోత్సాహం లేనిది కవితను సస్పెండ్ చేయడం సాధ్యమా?. కేటీఆర్‌ను కవిత వెనకేసుకురావడం పెద్ద డ్రామాగా అభివర్ణించారు. మొదట కేటీఆర్‌ను టార్గెట్ చేసిన కవిత... ఇప్పుడు హరీశ్‌రావు, సంతోశ్‌రావులను టార్గెట్ చేశారు అని మంత్రి సీతక్క ఆరోపించారు.

**కవితను విమర్శించిన మహిళా నాయకురాలు నష్టపోతారు...**

ఇకపోతే బీఆర్ఎస్ పార్టీ నుంచి కవిత సస్పెన్షన్ ఆ పార్టీ ఇంటర్నల్ వ్యవహారం అని చెప్పుకొచ్చారు. కానీ కవితను సస్పెండ్ చేసి సంబరాల పేరుతో పార్టీ కార్యాలయానికి నిప్పు పెట్టుకోవడం ఎందుకు అని ప్రశ్నించారు. సొంత ఆడబిడ్డ కవితను బీఆర్ఎస్ మహిళా నాయకులతో



విమర్శింప చేస్తున్నారు. ఈ మహిళా నాయకులు గతంలో మమ్మల్ని విమర్శించారు. కేసీఆర్ కుటుంబం అంతా ఒకటే.. భవిష్యత్తులో అందరూ కలిసి పోతారు. కవితను విమర్శించిన మహిళా నాయకురాలు నష్టపోతారు అని మంత్రి సీతక్క జోస్యం చెప్పారు.

**కవిత రాజకీయ అజ్ఞానానికి నిదర్శనం...**

కాళేశ్వరం ప్రాజెక్టులో వేల కోట్ల అవినీతి జరిగిందని తన వ్యాఖ్యల ద్వారా కవితే అంగీకరించారు అని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు. 'గతంలో కవిత మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిని విమర్శిస్తే ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కానీ కేసీఆర్ కుటుంబ సభ్యులైన హరీష్ రావు, సంతోష్ రావుపై ఆరోపణలు చేయగానే సస్పెండ్ చేశారు. కేసీఆర్ కుటుంబం మీద అవినీతి మచ్చ బయట పడగానే కవితను సస్పెండ్ చేశారు. రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లో హరీష్ రావు పనిచేస్తున్నారని కవిత మాట్లాడటం రాజకీయ అజ్ఞానానికి నిదర్శనంగా మంత్రి సీతక్క అభివర్ణించారు.ం

## మేకవన్నె పులులతో జాగ్రత్త నాన్న: కవిత

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
బీఆర్ఎస్ మాజీ ఎంపీ సంతోష్ రావుపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ అయిన కవిత బుధవారం మీడియాతో మాట్లాడారు. తాను పార్టీ సభ్యత్వాని, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసినట్టుగా ప్రకటించారు. ఈ క్రమంలోనే హరీష్ రావు, మాజీ ఎంపీ సంతోష్ రావు టార్గెట్‌గా తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ పార్టీని హస్తగతం చేసుకునేందుకు చూస్తున్నారని హరీష్ రావు, సంతోష్ కుమార్ టార్గెట్‌గా తీవ్ర ఆరోపణలు చేశారు.

కేసీఆర్‌కు నీడలాగా సంతోష్ రావు ఉంటారని... ఆయన కూరలో ఉప్పు లెక్క అని విమర్శించారు. ప్రతిదానిని చెడగొడతారని ఆరోపించారు. సంతోష్ రావు తీరు... చెప్పులోన రాయి చెవిలోన జోరీగ మాదిరి అని విమర్శించారు. సంతోష్ రావు సీఎంవో నుంచి ఫోన్ చేసి పోలీసుల మీద ఒత్తిడి తెచ్చి ... సిరిసిల్ల నియోజకవర్గం నేరెళ్లలో దళిత బిడ్డలను కొట్టించారని ఆరోపించారు. ధనదాహంతో సంతోష్ రావు ఈ పని చేస్తే... కేటీఆర్ బద్నాం అయ్యారని ఆరోపణలు చేశారు. కేసీఆర్ హరితహారం ప్రోగ్రామ్ చేస్తే... సినీ సెలబ్రిటీలను తీసుకొచ్చి గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అంటూ నకిలీ కార్యక్రమం చెపట్టారని మండిపడ్డారు. అమ్యూజ్‌మెంట్ పార్క్‌ల పేరుతో ఫారెస్ట్‌ల భూములు కొట్టేయాలని ప్లాన్ చేశారని ఆరోపించారు.

సంతోష్ రావుకు పార్టీలో ఇద్దరు, ముగ్గురు మనుషులు ఉన్నారని... అందులో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఒకరని అన్నారు. సామాన్య కుటుంబం నుంచి వచ్చిన శ్రీనివాస్ రెడ్డిని ఇప్పుడు ఆయన ఊర్లో శ్రీమంతుడు అని పిలుస్తారని చెప్పుకొచ్చారు. మొకిలాలో మేఘా కంపెనీతో కలిసి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి 750కోట్ల విలువైన విల్లా ప్రాజెక్టు చేస్తున్నారు. ఆ డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయి ?అవినీతి సొమ్ము కాదా? అని ప్రశ్నించారు. పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి విషయం తాను చెబుతుంది కాదని... పల్లా రాజేశ్వర్ రెడ్డి తనతో చెప్పిన మాట అని అన్నారు. సంతోష్ రావు క్లాస్ మెట్ తప్ప శ్రీనివాస్ రెడ్డికి ఉన్న అర్హత ఏమిటని ప్రశ్నించారు. మరొకరు ఎమ్మెల్సీ నవీన్ రావు అని...ఆయన సంతోష్ రావును దేవుడని చెబుతారని అన్నారు. తాను ఇప్పుడు చెబుతున్న విషయాల మీద సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. హరీష్ రావు, సంతోష్ రావులు... రాష్ట్రంలో కాంగ్రెస్‌తో కుమ్మకయ్యారని, అవసరమైనప్పుడు బీజేపీతో కలుస్తున్నారని... బీఆర్ఎస్‌కు పట్టిన జలగలు అని, పార్టీకి నష్టం చేస్తున్నారని ఆరోపించారు. తొలుత నిజామాబాద్ తన ఓటమికి కుట్రలు చేశారని... ఆ తర్వాత కామారెడ్డిలో కేసీఆర్ ఓడిపోయేవరకు, బీఆర్ఎస్ అధికారం కోల్పోయేవరకు పరిస్థితి వచ్చిందని చెప్పుకొచ్చారు.

తనకు 27 ఏళ్లు ఉన్నప్పుడు తెలంగాణ ఉద్యమం కోసం రాజకీయాల్లోకి వచ్చానని... ఇప్పుడు తనకు 47 ఏళ్లు అని... తన 20 ఏళ్లు బీఆర్ఎస్ కోసం, కేసీఆర్ కోసం, తెలంగాణ జాగృతి కోసం, ప్రజల కోసం గడిపానని తెలిపారు. కానీ ఇప్పుడు ఒక్కసారిగా పార్టీతో సంబంధం లేదని అనడం బాధ కలిగిస్తుందని... తనకు ప్రజల మద్దతు ఉందని, తాను వారి వద్దకే వెళ్తానని చెప్పారు. హరీష్ రావు, సంతోష్ రావులు మాత్రమే పార్టీ కోసం పనిచేశారా?... తాను ఏం చేయలేదా? అని ప్రశ్నించారు. తాను తెలంగాణ జాగృతి ద్వారా పనిచేసిన బీఆర్ఎస్‌కే ఓటు వేయమని చెప్పానని తెలిపారు. తన జీవితంలో ఇంకో పార్టీకి ఓటు వేయమని చెప్పలేదని అన్నారు. హరీష్ రావు, సంతోష్ రావులు మేకవన్నె పులులు అని... వారి గురించి ఆలోచన చేయాలని, జాగ్రత్తగా ఉండాలని కేసీఆర్‌ను మరోసారి కోరుతున్నట్టుగా తెలిపారు.

కేసీఆర్ మీద ఒత్తిడి తీసుకొచ్చి తనపై సస్పెన్షన్ వేటు వేయించారని... వారు ఎందుకు ఇలాంటి నిర్ణయం తీసుకున్నారనేది తనకు తెలియదని చెప్పారు. తనపై కుట్ర జరుగుతుందని అన్నప్పుడు, సస్పెన్షన్ చేసే ముందు పార్టీ నుంచి ఎలాంటి వివరణ కోరలేదని చెప్పారు. బీఆర్ఎస్‌లో ఉన్నట్టుండి క్రమశిక్షణ కమిటీ పుట్టుకొచ్చిందని... తనను సస్పెం ఓడ్ చేస్తున్నట్టుగా ప్రకటన వెలువడిందని అన్నా ఓరు. "రాఖీకి ముందు రోజు కేటీఆర్‌కు మెసేజ్ చేశాను... వచ్చి రాఖీ కడతానని చెప్పాను, మీడియా లేకుండా వస్తాను అని చెప్పాను... అన్న ఎక్కడికో వెళ్లాడు, బిజీగా ఉన్నారని అర్థం చేసుకున్నాను" అని కవిత తెలిపారు.



### గణేష్ పూజా కార్యక్రమంలో
# పాల్గొన్న కార్పొరేటర్లు

**హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి**
**మన్సూరాబాద్ డివిజన్ కొప్పుల నర్సింహా రెడ్డి కార్పొరేటర్**

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ డివిజన్ లోని వినాయక్ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ భవనంలో ఏర్పాటు మహా గణనాధుని పూజా కార్యక్రమంలో హయత్ నగర్, మన్సురాబాద్ డివిజన్ కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి, కొప్పుల నరసింహారెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ ఆ మహా గణనాధుని దీవెనలతో హయత్ నగర్ డివిజన్ వాసులందరూ సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించాలని కార్పొరేటర్ కోరుకున్నట్టు తెలిపారు.

ఈ యొక్క కార్యక్రమంలో హయత్ నగర్ గ్రామ పెద్దలు వినాయక నగర్ కాలనీ అధ్యక్షులు కళ్లెం శంకర్ రెడ్డి , కాలనీ సంక్షేమ సంఘం పురుషోత్తం, యాదయ్య గౌడ్, ఆవుల సత్యనారాయణ,మారం రంగారెడ్డి, బద్దం లక్ష్మణ్ , కొండల్ రెడ్డి, భరత్ రెడ్డి,వెంకటేష్ గౌడ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# గాడిదను చూస్తేనే గుర్రం విలువ తెలుస్తది

- రేవంత్ రెడ్డిపై కేటీఆర్ విమర్శలు
- కేసీఆర్ నాయకత్వంలో స్వర్ణయుగం
- సీబీఐ విచారణ జరపడం సిగ్గుచేటు
- మోడీ సంస్థ అని రాహుల్ అన్నారు
- కాంగ్రెస్ పాలనలోనే ఆగమాగమైంది
- కేసీఆర్ ఉన్నప్పుడే బాగుంది
- బీఆర్ఎస్‌కు కాంగ్రెస్ వత్తాసు

అలాంటి దార్శనికుడిపై సీబీఐ విచారణ జరపడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. కేటీఆర్ విమర్శిస్తూ, "మోడీ జేబు సంస్థ" అని రాహుల్ సీబీఐపై విమర్శలు చేస్తే, రేవంత్ అదే సంస్థను పొగడటం కాంగ్రెస్ ద్వంద్వ వైఖరిని చూపుతుందని అన్నారు. ఈ క్రమంలో మణుగూరుకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత ప్రభాకర్ రావు, ఆయన అనుచరులు ఎర్రవల్లిలో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి స్వాగతం పలికారు.

కేవలం 21 నెలల కాంగ్రెస్ పాలనలోనే తెలంగాణ ఆగమాగమైందని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. "కేసీఆర్ ఉన్నప్పుడే బాగుంది" అని ప్రజలంతా చెబుతున్నారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతోందని ఆరోపించారు. ఎన్నికలకు ముందు హామీల జాతర పెట్టి, ఎన్నికల తర్వాత చెప్పుల జాతర సృష్టించిందన్నారు. యూరియా కొరతతో రైతులు సొసైటీల ముందు చెప్పుల వరుసలు పెట్టుకోవాల్సి వస్తోందని ఎద్దేవా చేశారు. 2014లో వ్యవసాయ దిగుబడుల్లో 14వ స్థానంలో ఉన్న తెలంగాణను కాళేశ్వరం, సీతారామ, పాలమూరు-రంగారెడ్డి వంటి ప్రాజెక్టులతో దేశానికి అన్నం పెట్టే స్థాయికి తీసుకెళ్లింది కేసీఆర్ నాయకత్వమేనని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకమని, దీని వల్ల లక్షల ఎకరాలకు సాగునీరు, ఎన్నో గ్రామాలకు తాగునీరు అందుతోందని వివరించారు.

ముఖ్యమంత్రి స్థాయికి తగని భాషలో మాట్లాడుతున్నారని కేటీఆర్ రేవంత్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. తెలంగాణను క్యాన్సర్, ఎయిడ్స్ రోగులతో పోల్చడం, ఢిల్లీకి వెళితే తనను చెప్పులు ఎత్తుకుపోయేవాడిలా చూస్తారని అనడం ప్రజల్లో అసహనం కలిగించిందని అన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు, వైఎస్సార్, కేసీఆర్ వంటి నేతలను చూసిన ప్రజలు, రేవంత్ రెడ్డిని చూసి సిగ్గుపడుతున్నారని వ్యాఖ్యానించారు. కరోనా సమయంలో రాష్ట్ర ఆదాయం సున్నా అయినా రైతుబంధు, పెన్షన్లు, జీతాలను ఆపకుండా కేసీఆర్ సంక్షేమాన్ని కొనసాగించారని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ మాత్రం సాకులు వెతుకుతోందని దుయ్యబట్టారు.

అప్పుల విషయంలో కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలు అబద్ధమని, కేంద్రం ఇచ్చిన సమాధానం దీనికి నిదర్శనమని చెప్పారు. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుందని కేటీఆర్ గుర్తు చేశారు. వారసత్వ ఉద్యోగాల నుండి ఆరోగ్య సదుపాయాల వరకు అన్ని విధాలా సహకరించిందని అన్నారు. ఇచ్చిన పది హామీల్లో ఎనిమిది పూర్తిగా, రెండింటిని పాక్షికంగా అమలు చేయడం కేసీఆర్ ఘనత అని తెలిపారు. అయినప్పటికీ సింగరేణి బెల్ట్‌లో పార్టీ ఎందుకు బలహీనపడిందో లోతుగా అధ్యయనం చేసినట్టు వివరించారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది స్థానాలన్నింటిలో గులాబీ జెండా ఎగరాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ నెల 10, 11 తేదీల్లో భద్రాచలం, కొత్తగూడెం పర్యటనకు వస్తున్నట్లు ప్రకటించారు. "గాడిదను చూసినప్పుడే గుర్రం విలువ తెలుస్తుంది. రేవంత్ రెడ్డిని చూసిన తర్వాతే ప్రజలకు కేసీఆర్ విలువ తెలిసింది" అని అన్నారు. చిన్న చిన్న మనస్పర్థలు పక్కనపెట్టి, అందరూ కలిసికట్టుగా పనిచేసి స్థానిక సంస్థలతో పాటు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ విజయం సాధించాలన్నారు. తెలంగాణను మళ్లీ గాడిలో పెట్టాలంటే కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రి చేయడమే మార్గమని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రభాకర్ రావు, ఆయన అనుచరులు కాంగ్రెస్‌లో కొనసాగవచ్చని ఉన్నా, అక్కడ ఉండలేక బీఆర్ఎస్‌లో చేరినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం
04.09.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily



## నిమజ్జనానికి తరలిన గణనాథుడు



**సికింద్రాబాద్, విశాలభారతి:**
హమాలీ బస్తీ ఫేస్ 01లో సికింద్రాబాద్ కో ఇంచార్జ్ గస్కంటి విజయ్ కుమార్ మాదిగ అధ్యర్యంలో హుస్సేన్ సాగర్ గణేష్ నిమర్జనం చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో కుమార్, దినేష్ రాజ్, దుర్గాప్రసాద్, క్రీతిక్ తదితరులు

## భక్తులను ఆకట్టుకున్న గణనాధుని భజన



**సికింద్రాబాద్, విశాలభారతి:**
వారసిగూడ లో సిద్ధి వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని వద్ద పూజలు ఘనంగా జరుగుతున్నాయి. బజరంగ్ అవెన్యూ అపార్ట్మెంట్లో మంగళవారం రాత్రి భజన కార్యక్రమం కనుల పండుగగా జరిగింది. బౌద్ధనగర్ రామాలయ భజన బృందం సభ్యులు పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఏర్పరచారు. రామాలయం భజన గ్రూప్ సభ్యులు సుబ్బరాజు , సుబ్రహ్మణ్యం , గాత్ర గాయి జయలక్ష్మి , సరవణి , దేశ బోయిన నర్సింగ్ రావు , నరేష్ , శ్రీకాంత్, మాధవి , పద్మావతి , ధనుష్ , మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ గణపతికి లక్ష పుష్పార్చన



**జనగాం, విశాలభారతి:**
వినాయక నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని పట్టణంలోని 18 వ వార్డులో గల వాసవి కాలనీ ఫేస్-2 లో లక్ష పుష్పార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఇందుకు సంబంధించిన 35 రకాల పుష్పాలను తెప్పించారు. ప్రతి ఇంటి నుండి 10 రకాల పుష్పాలు తెప్పించి, ఆ పుష్పాలతో వినాయకుడిని అష్టోత్తర నామాలతో పుష్పాభిషేకం చేశారు. కాలనీలోని మహిళలు అందరూ ఉత్సాహంగా పాల్గొని గణనాథుడిని భక్తిశ్రద్ధలతో పూజించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వప్న రాథోడ్,భాగ్యమ్మ, పుష్పరాణి, షాలిని,నళిని, రజనీ,శిరీష, అండాలు ,కళ్యాణి,కమల, జ్యోతి, లక్ష్మి , గిరిజ, నీరజ, పావని, కాలనీ మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఉత్సవాల్లో పాల్గొన్న బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ దంపతులు



**దేవరుప్పుల, విశాలభారతి:**
మండలం, పెద్దమడూర్ గ్రామంలో శ్రీ మల్లికార్జున గజాణన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నేడు ప్రత్యేక పూజలు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు, కమిటీ శాశ్వత విగ్రహ దాత బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ దంపతులు హాజరయ్యారు. మొదట గణపతి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ గణనాథుడి కృపతో ప్రతి సంవత్సరం జరుగుతున్న ఉత్సవాలు సామాజిక ఐక్యతకు, భక్తి భావనలకు ప్రతీక. ఇలాంటి కార్యక్రమంలో బాగస్వాముులు అవ్వడం ఆనందంగా ఉంది. అన్నదానం అన్నది అత్యుత్తమ దానం. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ నిర్వాహకులు, కమిటీ సభ్యులు ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీకాంత్ దంపతులను శాలువాతో మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మల్లికార్జున గజాణన మండలి సభ్యులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రిపోర్టర్ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**వలిగొండ, విశాలభారతి:**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ఈనాడు రిపోర్టర్ పల్సం మైసయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మొగుళ్ల శ్రీనివాస్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిటిసి పల్సం రమేష్ గౌడ్, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షురాలు పడమటి మమతరెడ్డి, టౌన్ అధ్యక్షులు మహ్మద్ అఫ్రోజ్, కాసుల కృష్ణ గౌడ్, ఐటిపాముల ప్రభాకర్, కాశమల శేఖర్, పోలేపాక సత్యనారాయణ, బల్గురి నరేష్ రెడ్డి, మన్యం ప్రకాష్ రెడ్డి, భారత్, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు చెల్లించాలి

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**



ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టియు) రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పుట్టపాక ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ మేరకు ఆదిభట్ల మున్సిపాలిటీలోని కొంగరకలాన్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డిని కలిసి వారు ప్రాతినిధ్యం చేశారు. గత మూడు నెలలుగా పాఠశాలలు పరిశుభ్రంగా ఉంచడానికి వారు పనిచేస్తున్నారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా పాఠశాలలు పరిశుభ్రంగా ఉంచడానికి కార్మికులను ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. త్వరలో దసరా పండుగ రానుందని కావున కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని అదనపు కలెక్టర్ గారిని కోరారు. జిల్లా పరిషత్ లో ఉన్న ఉపాధ్యాయుల భవిష్య నిధి ఖాతాల(జిపిఎఫ్) సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. వేతనం నుండి మినహాయించిన డబ్బులు ఉపాధ్యాయుల ఖాతాలలో సరిగ్గా జమ కావడం లేదని వారు తెలిపారు. ఇతర జిల్లాల నుండి బదిలీ, ప్రమోషన్ లలో వచ్చిన ఉపాధ్యాయుల ఖాతాలు అయోమయంగా ఉన్నాయని వారు తెలిపారు. అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి తక్షణమే స్పందించి ఉపాధ్యాయుల సమస్యలు త్వరగా పరిష్కరించాలని జిల్లా విద్యాశాఖాధికారి మరియు జిల్లా పరిషత్ సీఈవో ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తు పాండురంగారెడ్డి, కృష్ణ, హీర్యా తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం వల్ల తెలంగాణ
# రైతు బతుకు మారింది



- రిపోర్ట్ అంతా ముఖ్యమంత్రి ఆడిస్తున్న డ్రామా
- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ భూస్థాపితం
- బోడుప్పల్ టీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి

**బోడుప్పల్, విశాలభారతి:**
తెలంగాణ రైతుల కన్నీళ్లు తుడవాలన్న మహోన్నత సంకల్పంతో, దేశ చరిత్రలోనే అతి పెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టుగా నిలిచే కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణానికి కృషి చేసి, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు (కేసీఆర్) కొత్త దశలో సాగునీరు అందించారని బోడుప్పల్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి పేర్కొన్నారు. బుధవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత రైతుల ఆత్మగౌరవాన్ని కాపాడటమే లక్ష్యంగా మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణానికి ముందడుగు వేశారన్నారు. దశాబ్దాలుగా సాగునీటి కోసం ఆరాటపడుతున్న తెలంగాణ రైతులకు కాళేశ్వరం ఆశాకిరణంగా నిలిచిందని యెలిపారు. నేడు లక్షలాది ఎకరాలకు సాగునీరు అందుతోంది. ఇది కేసీఆర్ గారి విజన్కి నిదర్శనమని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సమస్యలను పరిష్కరించే బదులు కేవలం ప్రజలను తప్పుదారి పట్టించడానికి డ్రామాలు ఆడుతోందని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టుపై నివేదికలు రప్పించి, దానిని అవినీతి కోణంలో చూపించి, కేసీఆర్ గారి ప్రతిష్ఠను దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారు. కార్యక్రమంలో గౌడ్ ,చంటి శ్రీనివాస్,కామగళ్ల నర్సింహ్మ,రాసాల మహేష్ యాదవ్,బోడగళ్ళ సదానంద్, అబ్దుల్ అలీం,పల్సం సోమన్న గౌడ్,యువజన నాయకులు సామల మనోహర్ రెడ్డి,ఉప్పరి విజయ్,చినింగళ్ళ శ్రీకాంత్, మైసగళ్ళ శ్రీకాంత్,తాడూరి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్2ను విమర్శించే హక్కు సీఎం రేవంత్కు లేదు



**శేరిలింగంపల్లి, విశాలభారతి:**
బీర్ఎస్ పార్టీ ని విమర్శించే నైతిక హక్కు సీఎం రేవంత్ రెడ్డీకి లేదని బిఆర్ఎస్ పార్టీ హైదర్ నగర్ డివిజన్ సీనియర్ నాయకుడు సింధం శ్రీకాంత్ అన్నారు. 2015 లో జరిగిన ఓటుకు నోటు కేసులో టిఆర్ఎస్ పార్టీ నామినేటర్ ఎమ్మెల్యే స్టీఫెన్ సన్ ఓటును కొనడానికి వచ్చి నోట్ల కట్టలతో ఏసీబీకి రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన దొంగ రేవంత్ రెడ్డి అని విమర్శించారు. అయినా రేవంత్ రెడ్డి కి బిఆర్ఎస్ పార్టీ నాయకులను అవినీతిపరులు అంటూ విమర్శించే నైతిక హక్కు లేదని, సీఎం మాటలు చూస్తూ ఉంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని సింధం శ్రీకాంత్ ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ కవిత ని సస్పెండ్ చేయడం, బిఆర్ఎస్ పార్టీ అంతర్గత విషయమని, ఈ వ్యవహారంలో తలదూర్చడం మాని రేవంత్ రెడ్డి తమ కాంగ్రెస్ పార్టీ అంతర్గత కుమ్ములాట మీద దృష్టి పెట్టి తమ పార్టీని, నాయకులను చక్క పెట్టుకుంటే మంచిదని హితో పలికారు. రేవంత్ రెడ్డి తను కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రిని అన్న విషయం కూడా మర్చిపోయి టిడిపి ప్రచార కర్తగా వ్యవహరిస్తున్న తీరును చూసి తెలంగాణ కాంగ్రెస్ క్యాడర్ అసహనం వ్యక్తం చేస్తూ.. మండిపడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు.

## మండల స్థాయి బోధనాభ్యసన సామగ్రి మేళా




**చౌటుప్పల్, విశాలభారతి:**
పట్టణ కేంద్రంలోని తంగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో మండల స్థాయి బోధనాభ్యాసన సామాగ్రి నేల నిర్వహించడం జరిగింది. ఈ మేళాలో మండలం లోని ప్రతి పాఠశాల నుండి ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది. ఉపాధ్యాయులు తమ బోధనలో వినూత్న పద్ధతిలో అనేక ఉపకరణాలను తయారుచేసుకొని విద్యార్థులకు ఆసక్తి కరమైన, మనసుకు హత్తుకుపోయే రీతిలో టీఎల్ ఎం ఉపయోగిస్తున్నారు. అలాంటి అనేక ఉపకరణాలను తమ తమ స్టాల్ లలో ప్రదర్శించడం జరిగింది. ప్రతి సందర్శకునికి తమ టీ ఎల్ఎం గురించి వివరించారు. అత్యుత్తమ బోధనోపకరణములను ప్రదర్శించిన వారిని ఎంపికచేసి, జిల్లాలో జరగబోయే టీ ఎల్ ఎం మేళా కు పంపించడం జరుగుతుంది. మేళా ప్రారంభకులు ముఖ్య అతిథులు వి. శేకర్ రెడ్డి ఆర్డిఓ ఎం ఆర్ఓబి. సందీప్ ఎంపిడిఓ, ఏసీపి మధుసూదన్ రెడ్డి,సీఐ మన్మథ కుమార్,చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య చైర్మన్, వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ఇంద్ర సేనా రెడ్డి పిఎసిఎస్ మాజీ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, ఈ గుర్వా రావ్ ఎం ఈ ఓ,జాన్ అఫ్గాన్ ఏ ఎం ఓ మరియు కాంప్లెక్స్ హెడమాస్టర్స్ శివ కుమార్, దుర్గయ్య గారు, గిరిధర్ బాబు, సత్యనారాయణ,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



**ఆర్మూర్, విశాలభారతి:**
నందిపేట్ మండలంలోని ఉమ్మేడ గ్రామంలోని బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుడికి ప్రతిరోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పదవ వార్షికోత్సవం సందర్భంగా మట్టి వినాయకుడు, వేదవ్యాసుడు ప్రతిమలను కళాకారుడు బుచ్చ శ్రీధర్ తయారుచేసి గ్రామస్తులచే శభాష్ అనిపించుకుంటున్నాడు. వినాయకుడి కొరకు వేసిన మండపం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అదేవిధంగా మట్టి విగ్రహాలను తయారు చేయడం వలన పర్యావరణాన్ని పరిరక్షించేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు.



## దైవచింతనతోనే మనిషిలో మార్పు

**తొర్రూరు, విశాలభారతి:**
తొర్రూర్ మండలం గోపాలగిరి, చెర్లపాలెం గ్రామాల్లో బుధవారం గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గోపాలగిరిలో జరిగిన అన్నదానంలో గ్రామస్తులు విస్తృతంగా పాల్గొన్నారు. అనంతరం చర్లపాలెం గ్రామానికి చేరుకున్న చైర్మన్కు మహిళలు మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. యువకులు డప్పులు మోగిస్తూ ఊరంతా ర్యాలీగా తీసుకెళ్లి గణపతి మండపానికి చేర్చారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ...దైవచింతనతోనే మనిషిలో మార్పు వస్తుంది. దైవం%-%ధర్మం నమ్మినవారు ఎప్పుడూ సన్మార్గంలో నడుస్తారు. గణపయ్య ఆశీస్సులతో పాలకుర్తి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుంచు సంతోష్, మాజీ మండల అధ్యక్షుడు మెరుగు మల్లేశం ,సీనియర్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ దేవరకొండ శ్రీనివాస్, చిట్టిమల్ల మహేష్, ఎద్దు మహేష్ యాదవ్, యనమాల రాకేష్, రవి, అంజయ్య, బుచ్చిరెడ్డి, హరికృష్ణ, మురళి, రామ్మోహన్ రెడ్డి, గజ్జి యాకయ్య, పులి గుజ్జ రామచంద్రు, సింగారపు యాకన్న తదితరులు పాల్గొన్నారు.



vishalabharathi Telugu Daily
విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం
04.09.2025
హైదరాబాద్
epaper.vishalabharati.com
www.vishalabharati.com



# సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**బోడుప్పల్, విశాలభారతి:**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచర్ల 3వ డివిజన్ వెంకట్ సాయి నగర్ కాలనీ లో రూ. 25 లక్షల నిధులతో నూతన సిసి రోడ్డు ప్రారంభించారు. ప్రారంభోత్స కార్యక్రమంలో పాల్గొన్న బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ . వారితో పాటు స్థానిక మాజీ కార్పొరేటర్ చందర్ గౌడ్, మాజీ కోఆప్షన్ మెంబర్ బ్రాహ్మణ్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు డీజేలు సీజ్



- నిర్వాహకులపై కేసు నమోదు
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- ఆర్మూర్ రూరల్ సిఐ శ్రీధర్ రెడ్డి

**ఆర్మూర్, విశాలభారతి:**
వినాయక విగ్రహాలను నిమజ్జనం కు తీసుకుపోయే సందర్భంలో డిజె సౌండ్లను పరిమితి కి మించి సౌండ్ పెట్టడం, యువకులు మద్యం సేవించడం, అల్లర్లను సృష్టిస్తే చట్ట విరుద్ధమైన పనులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్మూర్ రూరల్ సిఐ శ్రీధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో సంప్రదాయంగా శాంతియుతంగా జరుపుకోవాలని, శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీస్ లకు సహకరించాలని కోరారు. నందిపేట్ మండలంలోని ఐలాపూర్ గ్రామంలో మంగళవారం రాత్రి నిమజ్జనంకు వెళ్లే సమయంలో డీజే సౌండ్ ను పరిమితికి మించడం వల్ల ప్రజలకు ఇబ్బందులకు గురి చేయడం తో రెండు డీజేల సిస్టం లను సీజ్ చేసి, డీజే లను ఆపరేటింగ్ చేసిన వ్యక్తులపై డీజే యజమానులపై మరియు గణేష్ మండలి ఆర్గనైజర్ ల మీద కేసు నమోదు నమోదు చేసినట్లు ఎస్సై శ్యామ్ రాజ్ తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## కుమారుడుతో సహా గృహిణి అదృశ్యం



**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**
తట్టి అన్నారం గ్రామంలో నివాసం ఉంటున్నటువంటి గృహిణి తన కుమారుడితో సహా అదృశ్యమైన ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది అని ఇన్స్పెక్టర్ మాఖ్బొల్ జానీ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తట్టి అన్నారు గ్రామం నందు నివాసం ఉండే ఒక మహిళ తన కుమారుడితో సహా అదృష్టమైందని తన భర్త పత్లావత్ జైహింద్ తండ్రి మాన్సింగ్ 32 ప్రతిరీత్యా ఆటో డ్రైవర్ గా పనిచేసేవాడని తేదీ 01.09.2025 రోజు వెళ్లినట్లుగానే ఉదయం ఎనిమిది గంటల కు పని నిమిత్తం బయటకు వెళ్లినట్లు తెలిపారు, అదే రోజు రాత్రి సుమారు ఎనిమిది గంటల 30 నిమిషాలకు ఇంటికి వచ్చినప్పటికీ తన భార్య పట్ల సావిత్రి ( 26 )తన కుమారుడు విక్రాంత్( 5 ) సహా ఇంట్లో కనిపించకపోవడంతో తన మొబైల్ నెంబర్ కు ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ అని వస్తుండడంతో తన సమాచారం కోసం బంధువులను, మిత్రుల వద్ద ఆచూకీ కోసం ఎంత వెతికినా ఎటువంటి సమాచారం లేకపోవడం తన ఇంట్లో భార్య రాసినటువంటి లేఖను భర్త గమనించగా జైహిందర్ వద్ద ఇకపై జీవించలేనని తాను బెంగళూరులో తనకు తెలిసినటువంటి వ్యక్తి వద్దకు వెళుతున్నట్లు లేఖలో రాసి ఉన్నట్లు తెలిపారు, తన భర్త జహిందర్ ఫిర్యాదు మేరకు 647/2025 కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ మాఖ్బొల్ జానీ తెలిపారు.

## శివాన్ష్ గౌడ్ ని ఆశీర్వదించిన నల్ల శ్రీరామ్




**దేవరుప్పుల, విశాలభారతి:**
మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని అనగాని రాజు మరియు మౌనిక కుమారుడు శివాన్ష్ గౌడ్ ని ఆశీర్వదించరు ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల సీనియర్ నాయకులు రెడ్డిరాజుల రమేష్, వాసర్ల అశోక్, మొటికే చంద్రశేఖర్,మోటికె శ్రీహరి, దర్మాజి, మండల యూత్ ప్రధాన కార్యదర్శి మొగుళ్ళ హరీష్, పాలకుర్తి యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ లోడంగి అశోక్, రమేష్ వేణు, రాకేష్, గ్రామ కాంగ్రెసు పార్టీ నాయకులు తదితరుల పాల్గొన్నారు.

## గజముక యూత్ ఆధ్వర్యంలో అన్నదానం



**మునుగోడు, విశాలభారతి:**
జక్కలవారి గూడెం గ్రామంలో బుధవారం 8.వ రోజు గజముక యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని దాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారని అన్నారు అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో పవిత్రమైందని అన్నారు.సహకరించిన అన్నదాన దాతలు యాదవ సంఘం ఉపాధ్యక్షులు జక్కల కృష్ణ యాదవ్ లావణ్య రావుల శ్రీను నాగలక్ష్మి జక్కల సతీష్ ధనలక్ష్మి కర్నాటి శంకర్ కీర్తి జక్కల అశోక్ అనిత రావుల స్వామి గజముక యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల రిజర్వేషన్ల ఘనత కాంగ్రెస్ దే



**తొర్రూరు, విశాలభారతి:**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్న ఘనత కాంగ్రెస్ దేనని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ లు అన్నారు.శాసనసభలో బీసీ బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం ఏకగ్రీవంగా ఆమోదించిన నేపథ్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్.. బీసీలను అణగదొక్కారని మండిపడ్డారు. సవరణ బిల్లులను తెచ్చి బీసీలకు రాజకీయంగా సుస్థిర స్థానం కల్పిస్తున్న ఘనత కాంగ్రెస్ దేనన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు చిత్తశుద్ధితో పనిచేశారని చెప్పారు.కామారెడ్డి డిక్లరేషన్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, అధికారం లోకి వచ్చిన తర్వాత ఆ హామీని నెరవేర్చిందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని చోట్లా కాంగ్రెస్ జెండా ఎగరాలన్నారు.ఈ సమావేశంలో ఏఎంసి డైరెక్టర్ కంచర్ల వెంకటాచారి,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్,కాంగ్రెస్ నాయకులు చెవిటి సధాకర్, మంగళపల్లి రామచంద్రయ్య, తాళ్లపల్లి బిక్షం గౌడ్,దొంగరి శంకర్, కల్లూరి కుశాల్, వెన్నం సోమిరెడ్డి,దేవేందర్ రాజు, వెలుగు మహేశ్వరి, మహేష్ యాదవ్,రాణి, అనిత, రమేష్ నాయక్, తూర్పాటి రాంబాబు, మేఘ్యా నాయక్,చంటి, కాసర్ల రవి, కుంభం మహేష్, సాగర్, మనోహర్, నరహరి తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**వలిగొండ, విశాలభారతి:**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల ఎదులగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొంతం శ్రీనివాస్ గౌడ్ తండ్రి కొంతం వెంకటయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన దశదినకర్మ మంగళవారం ఎంఎంఎస్ గార్డెన్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి వెంకటయ్య గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సాంత్వన చెప్పారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మొగుళ్ళ శ్రీనివాస్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు తుమ్మల
వెంకట్ రెడ్డి, పడమటి మమత రెడ్డి, సురకంటి లక్ష్మారెడ్డి, మహమ్మద్ అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆర్థికసాయం



**పిట్టంపల్లి, విశాలభారతి:**
గ్రామంలో అన్నంపట్ల గ్రామ వాస్తవ్యులైన కాసగోని సునీత భర్త కాసగోని కిషన్ గౌడ్ ఇటీవల అనారోగ్యం కారణం చేత మరనించడం జరిగింది.ఈ విషయాన్ని తెలుసుకున్న తోటి పూర్వ పదోవ తరగతి 2006-2007 విద్యార్థులందరు కలిసి తమ వంతు ఆర్థిక సాయంగా రూ/-50 వేల రూపాయలు బాధితురాలు అయినా తల్లి తండ్రి ఇంటి వద్ద అంతటి సునీత కు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బండారు లింగారెడ్డి,అంతటి రవి,మహేష్,నరేష్, లింగస్వామి,గణేష్,నరసింహ, రమేష్ అశోక్, కుమార్, మైపాల్ రెడ్డి, సంతోష, స్వాతి, అనిత, అర్చన, సంధ్య,హేమలత పాల్గొన్నారు.



# మహిళా రైతులకు శిక్షణ కార్యక్రమం

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
శ్రీ కొండా లక్ష్మణ్- ఉద్యాన విశ్వవిద్యాలయం, ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి, మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ వారు సంయుక్తంగా వ్యవసాయ మరియు ఉద్యాన పంటలపై మహిళా రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రాజేంద్రనగర్ లోని ఉద్యాన కళాశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఉద్యాన విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకులు డాక్టర్ లక్ష్మీనారాయణ, జోనల్ రీసర్చ్ హెడ్ డాక్టర్ బి. అనిత కుమారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముల్కనూరు గ్రామం భీమదేవరపల్లి మండలం హన్మకొండ జిల్లాకు చెందిన 40 మంది మహిళా రైతులు పాల్గొనడం జరిగింది. మహిళా రైతులకు పండ్ల తోటల పెంపకం, నేల ఆరోగ్య సంరక్షణ చీడపీడల సమగ్ర యాజమాన్యం, పాడి పరిశ్రమ, కోళ్ల పెంపకం, గొర్రెల పెంపకం మొదలైన రంగాలకు చెందిన నిష్ణాతులతో శిక్షణ ఇచ్చి వారి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రభావతి, డాక్టర్ వెంకట రమేష్ పాల్గొన్నారు.



# రోడ్డు మరమ్మతులను పరిశీలన

**బోడుప్పల్, విశాలభారతి:**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ పరిధిలోని %××జు% సిటి కాలనీ, కాలనీలో జరుగుతున్న రోడ్డు మరమ్మత్తు పనులను స్థానిక మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి పరిశీలించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో తక్షణమే రోడ్డు మరుమతులు చేయాలని సంబంధిత అధికారులకు సింగిరెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో ఐ ఎన్ సి టి,కాలనీలా అధ్యక్షులు పి వసంత కుమార్ రెడ్డి,కార్యదర్శులు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

**మునుగోడు, విశాలభారతి:**
గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం నెలకు 26 వేలు ఇవ్వాలి అని సిఐటియు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు డిమాండ్ చేశారు . బుధవారం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎంపీడీవో యుగేందర్ రెడ్డికి పలు డిమాండ్ల తో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో గ్రామపంచాయతీ కార్మికులను ఎట్టి చాకిరి చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు వస్తే తప్ప కుటుంబం గడవని గ్రామపంచాయతీ కార్మికులకు నెలలు తరబడి జీతాలు చెల్లించకుండా పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు . గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల 5వ తేదీన జీతాలు ఇవ్వాలని అధికారులను కోరారు . కార్మికులకు దుస్తులు ,సబ్బులు, బూట్లు, సంవత్సరానికి రెండు జతల బట్టలు ఇవ్వాలని మండల అభివృద్ధి అధికారి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సిఐటియు అధ్యక్షులు పెరుమాళ్ళ రాజు తదితరులున్నారు.



# సాయం అందించె.. స్నేహితం విరిసె

**చిట్యాల, విశాలభారతి:**
ఆనందంలోనే కాదు.. ఆపదలోనూ తాము తోడుంటామని నిరూపించారు బాల్యస్నేహితులు. చిట్యాల మండలంలోని పిట్టంపల్లి గ్రామానికి చెందిన సునీతకు, బీబీనగర్ మండలం అన్నంపట్ల గ్రామానికి చెందిన కాసగోని కిషన్ గౌడ్ని కొన్ని సంవత్సరాల క్రితం వివాహం చేసుకుంది. కూలీ పనులతో జీవనం సాగిస్తున్నారు. కొంతకాలంగా ఆమె భర్త కిషన్ గౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. దీంతో కుటుంబ పెద్దను కోల్పోయిన సునీత ముగ్గురు చిన్నారులకు ఆధారం లేకపోవడంతో మరింత కుంగుబాటుకు గురైంది. ఈ విషయాన్ని తెలుసుకున్న ఆమె బాల్యస్నేహితులు సునీతకు చేయూత అందించాలని నిర్ణయించారు. ఈమేరకు 2006-07లో జడ్పీహెచ్ఎస్ చిన్నకాపర్తి పాఠశాలలో పదో తరగతి చదివిన సహచరులంతా కలిసి తలా కొంత నగదు జమచేసి రూ.50 వేల ఆర్థిక సాయాన్ని బుధవారం అందజేసి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా బాల్యస్నేహితులు బండారు లింగారెడ్డి, రవి, మహేష్, సురేష్, లింగస్వామి, గణేష్, నరసింహ, రమేష్, అశోక్, కుమార్, మైపాల్ రెడ్డి, సంతోష, స్వాతి, అనిత, అర్చన, సంధ్య, హేమలత పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేసిన బిజెపి ఇన్చార్జ్



**రాజేంద్రనగర్, విశాలభారతి:**
రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోనీ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి విలేజ్, సాయి బాబా నగర్, శాంతి నగర్, బుద్వేల్ పలు ప్రాంతాల్లో వినాయక నవరాత్రు ఉత్సవాలలో భాగంగా విఘ్నేశ్వరుడి ప్రత్యేక పూజ మరియు అన్నదానం కార్యక్రమంలో రాజేంద్ర నగర్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నేశ్వరుని చల్లని ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ప్రజలందరూ జీవితాంతం సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అదే విధంగా నిమజ్జనానికి వినాయకులను తరలిస్తున్న మండప నిర్వాహకులకు తగిన జాగ్రత్తలు, సూచనలను తెలియజేయడం జరిగింది. నిమజ్జనం మరియు శోభాయాత్రలకు సానిటేషన్ పరంగా గానీ లైటింగ్ గానీ, త్రాగునీరు, పరిశుద్య పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.